ఆదిలాబాద్ వార్త
అదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,
గురువారం 23, మార్చి 2023 8 పేజీలు



## సిఎస్‌సి హెల్త్‌కేర్ ద్వారా భవన కార్మికులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు



2 లో..

## శోభకృత్ నామ సంవత్సరంలో అందరి జీవితాలు

# శోభాయమానంగా ఉండాలి

- ఉగాది పండగ రోజు ఏరువాక కార్యక్రమంలో పాల్గొన్న భట్టి విక్రమార్క
- గిరిజనులతో పాటు నాగలి పట్టి దుక్కి దున్నిన సీఎల్పీ నేత



2 లో..

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

భట్టి విక్రమార్క హాథ్ సే హాథ్ జోడో యాత్ర ఆరు జోరుల పాటు వాడి వేడిగా గిరిజన ప్రజల సమస్యలపై స్పందిస్తూ, అధికార పార్టీ బిఆర్ఎస్ వైఫల్యాలను ఎండ గడుతూ నేనున్నాంటూ వారికి అభయహస్తం అందిస్తూ, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది. మీ సమస్యలను పరిష్కరిస్తామని, వారిలో మనం ధైర్యాన్ని నింపారు. బుధవారం రోజున హిందువుల తొలి పండుగ శోభకృత్ నామ సంవత్సర ఉగాది ఉన్నందున, పాదయాత్రలో భాగంగానే ఆసిఫాబాద్ జిల్లా కెరిమెరి మండలం బారే మూడి, ఝూరి గ్రామాల్లోని గిరిజన రైతులతో కలిసి, తాను రైతుగా మారి ఉగాది పండుగను ఎంతో ఉత్సాహంగా, సంప్రదాయబద్ధంగా జరిగే ఏరువాక కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ రోజున పశువులకు (కాడెద్దులకు) చేసే పూజలో పాల్గొని, వాటికి గట్కా బూరెలు వంటి ఆహారాన్ని అందించారు.

## ఓట్ల రాజకీయానికి ప్రజాధనం

# వృధా...

2 లో..




ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

తెలంగాణ ప్రభుత్వం యువతను క్రీడల్లో ప్రోత్సహించే దిశగా గ్రామీణ క్రీడా ప్రాంగణాలను పనికి ఆహార పథకం నిధులతో ఎంతో ఆర్భాటంగా మొదలుపెట్టి, వాటి సంరక్షణను మరిచారు.

-బోర్డులకే పరిమితమై, క్రీడలకు ఆస్కారమివ్వని, క్రీడాప్రాంగణాలు...
-చాలా చోట్ల స్కూళ్లలోనే ఏర్పాటు...
-నిరుపయోగమై, అలంకారప్రాయంగా మిగిలిన దుస్థితి...
-ప్రజాధనం వృధా, వాటి ఊసే ఎత్తని అధికారులు...

## గుట్టుగా గుట్కా దందా

వివరాలు 2 లో..



# విఫలమైన నిఘా వ్యవస్థలు

కిరాణ కొట్టలో, పాన్ టేలాల ద్వారా గుట్టు చప్పుడు కాకుండా విక్రయాలు
-లింగ బేధం లేకుండా దీన్ని ఉపయోగిస్తున్న వైనం
-సమాజాన్ని పట్టి పీడిస్తున్న వ్యసనాలలో ఇది ఒకటి. ఈ రుగ్మతను ఎదుర్కోవడం ఎలా?



## మిషన్ భగీరథలో ఉద్యోగాలు ఇప్పిస్తా అని మోసం చేసిన

2 లో..

# వ్యక్తి అరెస్టు



సిర్పూర్(టి),ప్రభాతవార్త : మిషన్ భగీరథలో సూపర్‌వైజర్ ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం చేసిన వ్యక్తిని సిర్పూర్ (టి) పోలీసులు అరెస్టు చేశారు.

ఈ సందర్భంగా సిర్పూర్(టి) పోలీస్ స్టేషన్‌లో కౌటాల సీఐ సాధిక్ పాషా, ఎస్ఐ దీకొండ రమేష్ గౌడ్ వివరాలు వెల్లడించారు. మండలంలోని గ్రామానికి చెందిన పలువురు యువకుల వద్ద రూ. 49,500 నగదుతో పాటు జిలాఖ్లలోని దహెగాం మండలంలోని యువకులతో పాటు ఇతర జిల్లాలో సైతం సదురు వ్యక్తి ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం చేసినట్లు తెలిపారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ , ఆదిలాబాద్,నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, మెదక్ తదితర జిల్లాలోని యువకులకు మిషన్ భగీరథలో ఉద్యోగాలు ఇప్పిస్తానని యువకుల వద్ద నుండి లక్షల రూపాయలను గూగుల్ పే ద్వారా అకౌంట్లోకి వేయించుకున్నట్లు పేర్కొన్నారు.

# ఓట్ల రాజకీయానికి ప్రజాధనం వృధా

మొదటి పేజి తరువాయి :

భూమిని గుర్తించే క్రమంలోనే పూర్తి అవగాహనా లోపంతో చేశారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. చాలా ప్రదేశాల్లో ఊరికి దూరంగా గుట్టల పై పంట పొలాల ప్రక్కన వీటిని ఏర్పాటు చేశారు. ఒక ఎకరం భూమిలో అన్ని సౌకర్యాలతో, ఖో,ఖో కబడ్డీ, వాలీబాల్, లాంగ్ జంప్ వంటి కోర్టులతో క్రీడా ప్రాంగణాల చుట్టూ ఆహ్లాదకరంగా ఉండేందుకు, వేప, బాదం, చింత, గుల్ మెహర్ సిస్సు, కానుగ, తంగేడు చెట్లను పచ్చదనం కోసం నాటుతామని, ఫౌంటెన్లు ఏర్పాటు చేస్తామని, తాగునీటి సౌకర్యం కల్పిస్తామని, హామీలను గుప్పించారు. కానీ చాలా గ్రామాల్లో అవి కార్యరూపం దాల్చలేదు. సౌకర్యాలు కల్పింకపోవడంతో అన్ని నిరుపయోగంగా మారాయి. కొన్ని గ్రామాల్లో ఊరికి దూరంగా ఉండటంతో వాటిని ఎవరు ఉపయోగించే పరిస్థితిలో లేవు, క్రీడా ప్రాంగణాలు



జంతువులకు ఆవాసాలుగా, పిచ్చి మొక్కలు పెరిగి బురదమయంగా మారి, వాటిల్లోకి వెళ్లడానికి వీలు లేకుండా ఉన్నాయి.

**---వసతులు లేవు, పరికరాలు లేవు శిక్షకులు లేరు...**

క్రీడా ప్రాంగణాలు ఉన్నచోట సరైన శిక్షకులు లేక, క్రీడా పరికరాలు లేక వెలవెలబోతున్నాయి. ఏ ఒక్క క్రీడాకారుడు కూడా అటువైపు కన్నెత్తి చూడని పరిస్థితి ఉంది. సర్కారు అనాలోచితం నిర్ణయం అధికారుల నిర్లక్ష్యం వల్లే ఉమ్మడి జిల్లాలో ప్రాంగణాల పేరిట కోట్ల రూపాయలు వృధా అయ్యాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. బోర్డులు పెట్టి ప్రజాధనాన్ని కొల్లగొట్టారని ఆరోపిస్తున్నారు. నాయకులు, అధికారులు ఇప్పటికైనా వాటి పై దృష్టి సారించి ఉపయోగంలోకి తీసుకువచ్చి యువతలో క్రీడా



నైపుణ్యాన్ని పెంచేందుకు ఉపయోగిస్తారని ఆశిద్దాం...

# గుట్టుగా..గుట్కా దందా విఫలమైన నిఘా వ్యవస్థలు

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

మొదటి పేజి తరువాయి :

నిషేధిత గుట్కా వ్యాపారం ఉమ్మడి జిల్లాలోని జిల్లా కేంద్రాలలో ఈ వ్యాపారం గుట్టుగా సాగుతోంది. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం గుట్కాల నిషేధం అమలు చేస్తున్నప్పటికి కొందరు అక్రమార్కులు మాఫియాను తలపించే విధంగా గుట్కా సామ్రాజ్యాన్ని నడిపిస్తున్నారు. ఇతర రాష్ట్రాల నుండి దొడ్డి దారిన దిగుమతి చేసుకుంటూ, మాఫియా ఎత్తులు వేస్తూ నిషేధిత గుట్కాను కిరాణా షాపులకు చేరవేస్తున్నారు. విజిలెన్సు అధికారులు, పోలీసులు అక్కడక్కడా దాడులు చేసి పట్టుకున్నప్పటికి..వ్యాపారాన్ని అదుపు చేయలేకపోతున్నారు. నగర శివారులే అడ్డాలుగా ఈ వ్యాపారం యధేచ్ఛగా సాగుతోంది. కొందరు వ్యాపారులు తమ ఇళ్లనే స్థావరాలుగా మార్చుకొని వ్యాపారం చేస్తున్నారు. ఎక్కువగా మధ్యతరగతి ప్రజలు, రోజువారీ కూలీలు, హైవే డ్రైవర్స్, అలవాటునే ఆసరాగా చేసుకొని ధరలను నాలుగింతలుగా అధికం చేసి అందినకాడికి దండుకుంటున్నారు.

**---ఉమ్మడి జిల్లా నలుమూలలు విస్తరించారు...**

పట్టణానికి చివరలో రహస్యంగా స్థావరాలు ఏర్పాటు చేసుకొని నగరమంతా వ్యాపారం



విస్తరించారనే సమాచారం. వాస్తవానికి ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకొని 2013 జనవరి 9 తేదీ నుంచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం గుట్కా, పొగాకు ఉత్పత్తులపై నిషేధం విధించింది. గుట్కాలు విక్రయించడం చట్టరీత్యానేరం. వీటి వినియోగం ద్వారా గొంతు క్యాన్సర్ బారిన పడుతుండటంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. అయితే ఈ నిషేధం ఎక్కడ కనిపించడం లేదు. గ్రామీణ ప్రాంతాల్లో, జిల్లా కేంద్రంలో బహిరంగంగా విక్రయాలు కొనసాగుతున్నాయి. కానీ ఇవేవీ అధికారులకు కనిపించకపోవడం విచారకరం.

**--తూతూ మంత్రంగానే దాడులు**

ప్రభుత్వం గుట్కా నిషేధాన్ని అమలు చేసే బాధ్యతను మూడు శాఖలకు అప్పగించింది. రెవెన్యూ, పోలీసు, ఆహార తనిఖీ అధికారులు సంయుక్తంగా గుట్కా విక్రయాలను అడ్డుకోవాల్సి ఉంది. కానీ రెవెన్యూ ఆహార తనిఖీ అధికారులు చోద్యం చూస్తున్నారు. తప్ప అరికట్టేందుకు చర్యలు తీసుకోవడం లేదు. ఇకపోతే పోలీసు శాఖ అధికారులు అప్పుడప్పుడు గుట్కా స్థావరాలపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేస్తున్నారు. ఐతే ఈ దాడులు నామమాత్రంగా జరుగు తున్నాయని, గుట్కా వ్యాపారులకు సహాకరిస్తూ ఒక పోలీసు అధికారి ప్రతినెలా మాముళ్లు తీసుకుంటున్నట్లు వినికిడి. దీంతో వీటి ధరలను మూడు, నాలుగిందలు చేసి విక్రయిస్తున్నారు. మూడు రూపాయిలకు విక్రయించాల్సిన గుట్కాను రూ.30 రూపాల యలకు విక్రయిస్తున్నారు. జిల్లా కేంద్రంలోని చాలా కిరాణ షాపుల్లో, పాన్ టేలలో, రద్దీగా ఉండే రైల్వే స్టేషన్లో బస్ స్టేషన్‌లో ఉండే పాన్ టేలాల్లో విరివిగా గుట్కా విక్రయాలు జరుగుతున్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కరోనా సమయంలోను దీనికి అడ్డుకట్ట వేయలేక పోయాం. వీటిని నమలడం వల్ల నోటి క్యాన్సర్ వచ్చిన ఎందరో, నరకయాతన అనుభవించి చనిపోయిన సంఘటనలు మనం గమనించవచ్చు. వీటిని నమలి ఎక్కడపడితే అక్కడ జనసాంద్రత ఉన్నటు వంటి ప్రదేశాలలో ఉమ్మడం వల్ల వైరస్ వ్యాపిస్తుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. మనం గమనించనట్లయితే జనసాంద్రత ఉండే ఏ ప్రదేశంలో చూసిన మనకు ఇది గోచరిస్తుంది.

## ప్రకృతి పానియాలు సేవిద్దాం

నల్లగొండ టౌన్, మార్చి 22 ప్రభాతవార్త

స్థానిక గడియారం సెంటర్‌లో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం హానికరమైన కృత్రిమ పానియాలు మానేద్దాం - ప్రకృతి పానియాలు సేవిద్దాం అనే నినాదంతో ఉగాది పచ్చడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న టిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య మాట్లాడుతూ ప్రకృతిలో లభించే పానియాల వల్ల ఆరోగ్యాలకు ఎంతో మేలు జరుగుతుందని, కృత్రిమమైన పానియాల వల్ల ఆరోగ్యాలు పాడవుతాయన్నారు. అందరూ ప్రకృతి పానియాలు సేవించి ఆరోగ్యాలు కాపాడుకోవాలన్నారు. ఈ సందర్భంగా టిఎస్ యుటిఎఫ్, జిల్లా జన విజ్ఞాన వేదిక కమిటీలను ఆయన అభినందించారు. జిల్లా



విద్యాశాఖ అధికారి భిక్షపతి పానియాలను అందజేసి ఇటువంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి, నన్నూరు వెంకటరమణారెడ్డి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎడ్ల సైదులు, పెరుమాళ్ల వెంకటేశం, చంద్రశేఖర్‌రెడ్డి, సైదులు, శేఖర్‌రెడ్డి, సిహెచ్. అరుణ, గేర నరసింహ, నల్లపురాజు వెంకన్న, రమాదేవి, మురళి, ఎరనాగుల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉగాది పర్వదిన వేడుకలు

మునగాల, మార్చి 22 ప్రభాతవార్త

ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని మునగాల, మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించుకున్నారు. నూతన తెలుగు సంవత్సరాది అయిన ఉగాది వేడుకలను గ్రామాల్లో సందడి వాతావరణం మధ్య పండుగను జరుపుకున్నారు. ఉగాది అనగానే రైతులకు గోమాత పూజ, ఏరువాక తదితర కార్యక్రమాలు చేపట్టే విషయం తెలిసిందే. వ్యాపారస్తులు ఉగాది సందర్భంగా పూజా కార్యక్రమాలు చేపట్టి కొత్త దస్త్రాలను నిర్వహించే తోరణాలు కట్టి అలంకరించారు. శోభకృత్ నామ సంవత్సరంలో అన్ని శుభాలు కలగాలని, సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలు కలగాలని పూజించారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ పెద్దలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## శోభకృత్ నామ సంవత్సరంలో అందరి జీవితాలు శోభాయమానంగా ఉండాలి

మొదటి పేజి తరువాయి :



కర్షకులు ఈ పండుగ రోజు వారికి సంవత్సరాంతం సహకరించే కాడెద్దులను అలంకరించి వాటిని ఆరాధిస్తారు. తొలి పూజ చేసి, జీవనాధారమైన, వృత్తిపరమైన, కట్టెలు కొట్టడం, భూమిని దున్నే ఈ ఆరుకోవడం కార్యక్రమంలో గిరిజనులతో పాటు ఆరుకొని(ఏరువాక) భూమిని దున్నడం, వారితో కలిసి సాంప్రదాయ వంటలను సహపంక్తి భోజనం చేసి వారిచ్చిన ఆతిథ్యాన్ని స్వీకరించి పిండి వంటలను ఆస్వాదించడం, వారి సంస్కృతి సాంప్రదాయాలను చూసి మెచ్చుకోవడం జరిగింది. భట్టితో పాటు జిల్లా, మండలంలోని ముఖ్యమైన కాంగ్రెస్ నాయకులు పాలుపంచుకోవడం జరిగింది. ఆ తర్వాత గ్రామ ప్రజలకు రాష్ట్ర ప్రజలకు ప్రపంచంలో నలుమూలల్లో ఉన్నటువంటి భారతీయులకు తొలి పండుగ ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పండుగ అందరి జీవితాల్లో సుఖసంతోషాలను, ఆయురారోగ్యాలను, మంచి భవిష్యత్తును ప్రసాదించాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నాని, దేవుడు తప్పకుండా కరుణిస్తాడని ఆయన పేర్కొన్నారు.

## సిఎస్‌సి హెల్త్‌కేర్ ద్వారా భవన కార్మికులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు

మొదటి పేజి తరువాయి :

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో సిఎస్‌సి హెల్త్ కేర్, తెలంగాణ ప్రభుత్వ కార్మికశాఖ ద్వారా భవన నిర్మాణ కార్మికులకు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఎస్‌సి హెల్త్‌కేర్ జిల్లా కో ఆర్డినేటర్ ఆకుల శ్రీకాంత్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు లేబర్ కార్డు కలిగి ఉన్న వారికి 55 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేయబడునని తెలిపారు. ప్రతీరోజు పరీక్షలు నిర్వహించిన అనంతరం వారికి అవసరమైన మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అలాగే పరీక్షలు నిర్వహించిన అనంతరం అవసరమైన వారికి వారం రోజుల తర్వాత రిపోర్టులు కూడా అందించడం జరుగుతుందని తెలిపారు. కార్మికులకు డాక్టర్ రణీత్ కుమార్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ లేబర్ అధికారిణి జి.శ్రావణి, లేబర్ ఆఫీసర్ సాయిబాబా, ల్యాబ్ టెక్నీషియన్లు, లేబర్ యూనియన్ లీడర్లు, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథలో ఉద్యోగాలు ఇప్పిస్తా అని మోసం చేసిన వ్యక్తి అరెస్టు

మొదటి పేజి తరువాయి :

సిర్పూర్ పోలీస్‌స్టేషన్‌లో అందిన ఫిర్యాదు మేరకు నిందితుడు నల్గొండ జిల్లా గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు పేర్కొన్నారు. నిరుద్యోగ యువకులు అపరిచిత




వ్యక్తులు చెప్పే మోసపూర్తిమైన మాటలు నమ్మి మోసపోవద్దని ఎలాంటి అనుమానిత వ్యక్తులు ఫోన్ చేసిన కనబడిన పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

# కుస్తీ పోటీల్లో పాల్గొన్న మల్లయోధులు

**కుభీర్, ప్రభాతవార్త :**

కుభీర్ మండల కేంద్రంలో శ్రీ విఠలేశ్వర మందిర ఆలయ కమిటి ప్రతీ సంవత్సరం ఉగాది రోజున కుస్తీ పోటీలు కుభీర్ కేంద్రంలోని వివేకానంద చౌరస్తాలో నిర్వహించారు. ఈ కుస్తీ పోటీల్లో పలువురు మల్లయోధులు మహారాష్ట్ర నుంచి పెద్ద మొత్తం జనాభా తరలివస్తారు. కుస్తీ పోటీల్లో ప్రథమ బహుమతి 5001 రూపాయలు, ద్వితీయ బహుమతి రూ.3001 గా ఇస్తారని, శ్రీ విఠలేశ్వర మందిర కమిటి సదర్ నారా పరశురాంతోపాటు కమిటి మెంబర్లు అన్నారు. ఈ



బహుమతులు అందించిన అనంతరం ప్రథమ బహుమతి తీసుకున్న మల్లయోధున్ని శ్రీ విఠలేశ్వర మందిరంలోకి తీసుకువెళ్లి దర్శనం చేయించి వారిని పంపిస్తారు. ఇలా ప్రతీ సంవత్సరం శ్రీ విఠలేశ్వర ఆలయ కమిటి సభ్యులు ఉగాది రోజున మల్లయోధుల కుస్తీ పోటలు నిర్వహిస్తామని కుభీర్ మండల ంలోనఇ ఆయా గ్రామాల వారు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారని గ్రామస్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటి సదర్ నారా పరశురాం, బచ్చు ప్రసాద్, బోయిడి విఠల్, వడ్నం నాగేష్, పోగుల బాబు, ఎన్నిల అనిల్, వివేకానందతోపాటు పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

# వెన్నెల డ్యాన్స్ అకాడమి ఆధ్వర్యంలో ఉగాది సంబరాలు

**నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం సమీపంలో వెన్నెల డ్యాన్స్ అకాడమి డైరెక్టర్, డ్యాన్స్ మాస్టర్ ధన్‌రాజ్ ఆధ్వర్యంలో బుధవారం రోజు ఉగాది సంబరాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా కార్యక్రమాన్ని ఎంపిపి రామేశ్వర్‌రెడ్డి, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మారుగొండ రాములు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి నిర్మల్ జిల్లా నుంచే కాకుండా ఆదిలాబాద్, నిజామాబాద్ తదితర జిల్లాల నుంచి కళాకారులు వచ్చి తమ ప్రదర్శనను అద్భుతంగా ప్రదర్శించారు. ఫోక్ సింగర్‌లు ద్యాగ లక్ష్మి,





ప్రియా, స్నేహశర్మ, లక్ష్మి, రవివర్మ, శ్రీకాంత్‌లు తమ ప్రదర్శనతో చూపరులను ఆకట్టుకున్నారు. అనంతరం కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని మైమరిపించాయి. అలాగే ఇతర జిల్లాల నుంచి పాల్గొన్న 25 మంది కళాకారులకు వెన్నెల డ్యాన్స్ అకాడమి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి మెమోంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొరిపెల్లి రామేశ్వర్‌రెడ్డి, మారుగొండ రాము, కళాకారుడు నాగరాజు, డాక్టర్ కిరణ్ దంపతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో ఘనంగా ఉగాది వేడుకలు

**నిర్మల్, ప్రభాతవార్త :**



నిర్మల్ జిల్లాలోని ఆర్‌కె కన్వెన్షన్ హాల్‌లో ఉగాది పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఉగాది ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో పండుగను సాంస్కృతిక కార్యక్రమాల మధ్య వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ప్రతినిధిగా రేణుకా ఎల్లమ్మ స్వామి, పండితులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అనేక రకాలైన జానపదాలు నృత్యం, యోగా లాంటి ఎన్నో శ్రవణ నైవేంద్రియాలకు ఆకట్టుకునేవిధంగా కళాకారులు మాటలతో డ్యాన్సులతో చూపరులను ఆకట్టుకున్నారు. పండితులు ఈ సందర్భంగా నూతన సంవత్సర పంచాంగాన్ని చదివి వినిపించారు. విద్యార్థులు, విద్యార్థినిలు ముత్యాలు, యోగాసాలు చేసి చూపరులను అబ్బుపరిచారు. ఈ కార్యక్రమలో ఉగాది ఉత్సవ కమిటి అధ్యక్షుడు నారాయణ, కమిటి సభ్యులు, కళాకారులు, నిర్మల్ జిల్లాలోని వివిధ ప్రదేశాల నుంచి పెద్ద ఎత్తున కళాభిమానులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**హాజీపూర్, ప్రభాతవార్త**

పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మొగిలి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మాదవరపు జీవన్ రావు అన్నారు. బుధవారం ఉగాది పర్వదినం పురస్కరించుకొని మండల కేంద్రంతో పాటు ఆయ గ్రామాల్లో నడిపెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మాజీ వైస్ ఎంపీపీ మందపల్లి శ్రీనివాస్, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ పుస్కూర్ శ్రీనివాస్ రావుతో కలిసి క్లాత్ బ్యాగ్స్‌ను అందజేశారు. ప్లాస్టిక్ కవర్ల వాడకం నిలిపివేయాలని క్లాత్ బ్యాగ్స్ గాని పేపర్ బాగ్స్ గాని వాడాలని సూచించారు. అనంతరం సర్పంచులు ఎంపీటీసీలు ఆయా గ్రామాల్లో క్లాత్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు గొల్ల శ్రీనివాస్, జెడ్పి కోఆప్షన్ నయీం పాషా, ఎంపీపీ కోఆప్షన్ రఫిక్, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## కుభీర్‌లో ఘనంగా ఉగాది పండుగ

**కుభీర్, ప్రభాతవార్త :**





కుభీర్ మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాలు ఉగాది పండుగను ఘనంగా జరుపుకున్నారు. కొత్త సంవత్సరానికి స్వాగతం తెలుపుకుంటూ తెలుగింటి ప్రజలు వారివారి పొలాలకు వెళ్లి ఈ సంవత్సరం కొత్తగా పూసిన వేపచెట్టు పువ్వులను తీసి మామిడికాయలు కొత్తచింతపండుతో అంబల్లు తయారుచేసి కొత్త కొత్త వంటకాలు చేసుకుని వారిపొలంలో భోజనాల కార్యక్రమంలో పలువురిని పిలుచుకునఇ అన్నదాన కార్యక్రమం నిర్వహించుకునఇ బసవన్నలకు ముస్తాబు చేసి పూజలు నిర్వహించి భూమిపూజ చేసి భూమికి ముహూర్తం చేసి ఈ సంవత్సరంలో వారు వేసిన పంటలు బాగా పండాలని అందరూ రైతులు బాగుండాలని రైతులు ప్రతీ సంవత్సరం ఉగాది ఘనంగా జరుపుకుంటారు. తిరిగి ఇంటికి వచ్చి వారి ఇంటి సమీపంలో ఉన్న చెట్లనఉ చూసి ఉయ్యాలలు కట్టి చిన్నపిల్లల నుంచి పెద్దవారితో పాటు పలువురు ఉయ్యాలలో ఆడుతారు. ఒకరినొకరు సంతోషంగా పలకరించుకఉంటూ ఉగాది శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## బిఎస్ఎన్ఎల్ ఆధ్వర్యంలో ఫార్మేషన్ డే

**నిర్మల్, ప్రభాతవార్త :**



నిర్మల్ జిల్లా కేంద్రంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయంలో బుధవారం రోజు బిఎస్ఎన్ఎల్ ఫార్మేషన్ డే కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి వై.శంకర్ జెండా ఆవిష్కరించి బిఎస్ఎన్ఎల్ యావత్ భారతదేశంలో కమ్యూనికేషన్ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చిందని తెలిపారు. బిఎస్ఎన్ఎల్ సేవలు మన భారతదేశంలో ఎంతోమంది వాడుకుంటూ ఆనందోత్సవాల్లో వారి మనోభావాలను పంచుకుంటున్నారని ఈసందర్భంగా తెలియజేశారు. బిఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్ ఆధ్వర్యంలో ఎన్నో మంచి కార్యక్రమాలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎన్ఎల్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# నిర్మల్ వార్త



## ఉత్సాహంగా ఉగాది ఉత్సవాలు

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**



నిర్మల్ జిల్లా కేంద్రంలో ఉగాది ఉత్సవాలు బుధవారం రోజు అత్యంత వైభవంగా ఉత్సాహంగా, ఆట పాటలతో నిర్వహిం చారు. పట్టణంలోని బంగల్‌పేట్ మహాలక్ష్మి ఆలయంలో, విశ్వహిందు పరిషత్ ఆధ్వర్యంలో ఉగాది ఉత్సవాల్లో భాగంగా ఉగాది పచ్చడిని అందరికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ శోభకృత నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలుపుతూ ఈ కొత్త సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, పిల్లా పాపలు సంతోషంగా ఉండాలని పలు దేవాలయాల్లో పంచాంగ శ్రవణాన్ని పటించడం జరిగిందని తెలిపారు. అలాగే పలు ఆయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఆదుముల్ల రమాదేవి పద్మాకర్, మహాలక్ష్మి ఆలయ కమిటి చైర్మెన్ కొడుకుల గంగాధర్, ఇంద్ర, టిఆర్ఎస్ కో ఆప్షన్ మెంబర్ గోవర్ధన్, రాజేశ్వర్, కాళ్ల సంతోష్, నరేంధర్, పాతర్ల నరేష్, శ్రీకాంత్, విశ్వహిందు పరిషత్ నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ భవన్ ముట్టడి

**- తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల సమస్యల సాధనకై ఛలో విద్యుత్ సౌధ**

**నిర్మల్, ప్రభాతవార్త :**



నిర్మల్ జిల్లా కేంద్రంలోని విద్యుత్ ఉద్యోగుల సమ్మెకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలంగాణ స్టేట్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటి టిఎస్పీఈ జెఎసి అధ్యక్షుడు పోచయ్య ఒక సందర్భంతో తెలియజేశారు. 2022 ఏప్రిల్‌లో వేతన సవరణ చేయాల్సి ఉండగా ఒక సంవత్సరం గడిచిన గాని ఇప్పటి వరకు వేతన సవరణ చేయని కారణంగా ఈ సమ్మెకు దిగుతున్నట్లు టిఎస్పీఈ జేఏసి కమిటి తెలియజేసింది. ఒకవేళ మా సమస్యలను పట్టించుకోకపోతే మేము మునుముందు జరిగే పరిణామాలు వేరుగా ఉంటాయని తెలియజేసింది. ఒక సంవత్సరం నుంచి వేతన వసరణ చేయలేనందున 24 మార్చి 2023 ఛలో విద్యుత్ సౌధ భవన్ హైదరాబాద్ చేపడుతున్నామని తెలియజేశారు. మా యొక్క ప్రధాన డిమాండ్లు వేతన సవరణ 2022 ఈపీఎఫ్ టు జీపిఎఫ్ (1999–2004) ఆర్టిజన్ సమస్యలు, ఇతర సమస్యలతో ఈ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## శారీరక, మానసిక ఉల్లాసానికి క్రీడలు అవసరం

**సారంగాపూర్, ప్రభాతవార్త :**

చదువుతోపాటు క్రీడలు ఎంతో అవసరమని, క్రీడల వల్ల మానసి కొల్లాసం కలుగుతుందని ఎంపిపి అట్ల మహిపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం కౌట్ల బి గ్రామంలో ఉగాది పండుగను పురస్కరించుకుని గ్రామ రైతులందరూ బాల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీల లో పండుగ రోజు శాంతియు తంగా తెలుపురంగు దుస్తులు ధరించి 50 మంది రైతులు ఈ పోటీలో పాల్గొని తెలుగు సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఉన్నత చదువులు చదువుకుని వ్యవసాయంపై మక్కువ ఉండడం పండుగ రోజు ఐక్యతభావం కనిపించడానికి బాల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించుకుని శారీరక, మానసిక ఉల్లాసం పొందడం గొప్ప అనుభూతి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల రైబస మధుకర్‌రెడ్డి, మ్యాక్స్ వైస్ ప్రసిడెంట్ ఇప్ప వెంకట్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, వాసవి స్కూల్ కరస్పాండెంట్ పోతారెడ్డి, శివారెడ్డి, మధుకర్ రెడ్డి, సత్యపాల్, నర్సారెడ్డి, రెడ్డి యూత్ సభ్యులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంట నూతన తెలుగు సంవత్సరాది ఉగాది సంబరాలు

లక్షెట్టిపేట, ప్రభాతవార్త



లక్షెట్టిపేట మున్సిపాలిటీలోను మండలంలోని ప్రజలు ప్రతి ఇంట శ్రీ శోభకృత్‌నామ సంవత్సర ఉగాది పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఉదయాన్నే ప్రతి ఇంటి ముందు మామిడి తోరణాలతో చక్కగా అలంకరించి ముగ్గులు వేశారు. ప్రతి ఇంట్లో షడ్రుచులు ఉగాది పచ్చడిని తయారు చేసి దేవునికి నైవేద్యంగా పెట్టి తర్వాత కుటుంబ సభ్యులందరూ ఉగాది పచ్చడి, ప్రసాదాలు స్వీకరించారు. ఉదయం నుండి చాలామంది దేవాలయాలకు వెళ్లి పంచాంగ శ్రవణం ఆలకించారు. ఇళ్లలోనూ టీవీల ముందు కూర్చుని పంచాంగ శ్రవణం విన్నారు. నూతన ఉంటే ఈ విధంగా భక్తి శ్రద్దలతో జరుపుకోవాలని ఒకరికొకరు నూతన తెలుగు సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.



మంగళా వారం ఆర్థరాత్రి అస్తమిస్తున్న అమావాస్య చీకట్లు..వేపపువ్వు వాసనలు ఉన్నాయి. మామిడికాయ పుల్లదనం, ఆరోగ్యానిచ్చే పచ్చడి ఉంది.. వీధుల్లో నూతన వస్త్రాల తళతళలు దివ్యాశిస్సుల కోసం దేవాలయ దర్శనాలు గడపగడపనా టి.విలో పంచాంగ శ్రవణాలు...ఇంటింటి షడ్రుచుల పచ్చడి.. ఇదీ తెలుగుదనం అంటే... ఇదే మన సంస్కృతి సాంప్రదాయం అంటే అని అందరూ అనుకుంటూ నూతన తెలుగు సంవత్సరాది ఉగాది పండుగని ఆనందంగా స్వాగతించారు.

# చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో టాలెంట్ డాన్స్ అకాడమీ ఉగాది వేడుకలు

మందమర్రి టౌన్, ప్రభాతవార్త



మందమర్రి దుర్గం పోషం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దుర్గం రాజేష్ సహకారంతో టాలెంట్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో బుధవారం రోజున స్థానిక మందమర్రి మార్కెట్ భక్త ఆంజనేయస్వామి దేవాలయంలో టాలెంట్ డాన్స్ అకాడమి డాన్స్ మాస్టర్ సునార్కర్ రాంబాబు అధ్యక్షతన జరిగిన ఈ శోభాకృత్ నామ సంవత్సర ఉగాది ఉత్సవాలను జిల్లా పరిషత్ చైర్మన్ నల్లాల భాగ్యలక్ష్మి, మాజీ శాసనసభ్యులు నల్లాల ఓదేలు, దుర్గం పోషం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దుర్గం రాజేష్, అకాడమీ వ్యవస్థాపకులు, గ్రాండ్ మాస్టర్ జూపాక గోపి, అకాడమి గౌరవ అధ్యక్షులు ఉదారి, చంద్రమోహన్ గౌడ్, మందమర్రి బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జే.రవీందర్, టిబిజికెఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ మేడిపల్లి సంపత్, మందమర్రి మార్కెట్ వ్యాపారుస్తుల సంఘం అధ్యక్షుడు తమ్మిశెట్టి విజయ్, గంప ఆంజనేయులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆ కార్యక్రమానికి ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి నటరాజ పూజ నిర్వహించి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తదుపరి వారు మాట్లాడుతూ ఉగాది తెలుగువారికి ముఖ్యమైన పండుగ దీనిని ఎంతో ఘనంగా జరుపుకుంటారు. ఉగాది పచ్చడి ఈ పండుగ ప్రత్యేకమైంది. షడ్రుచుల సమ్మేళనం-తీపి, పులుపు, ఉప్పు, కారం, చేదు, వగరు అనే ఆరు రుచులు కలిసిన ఉగాది పచ్చడి తెలుగు వారికి ప్రత్యేకం.



సంవత్సరం పొడుగునా ఎదురయ్యే మంచి చెడులను, కష్టసుఖాలను సంయమనంతో స్వీకరించాలన్న సందేశాన్ని ఉగాది పచ్చడి మనకు తెలియజేస్తుంది అని అన్నారు. చిన్నారుల చేసిన శాస్త్రీయ నృత్య ప్రదర్శన వచ్చిన వారిని అలరించాయి. భక్త ఆంజనేయస్వామి దేవాలయం అర్చకులు సోనల్ శర్మ పంచాంగ శ్రవణం చెప్పారు. వచ్చిన అతిథులకు అకాడమీ సభ్యులు అతిథులను శాలువాలతో సన్మానించారు. అనంతరం దేవాలయంలో అతిథులకు, పలువురికి ఉగాది పచ్చడి, బూరెలు పంపిణీ చేశారు.

# నీరు.. నీరు.. నీరు

**-రేపటి తరానికి నీటీ భరోసా ఉండదు.**

**-విస్తృతంగా అన్ని ప్రాంతాల్లో మొక్కలు నాటాలి**

**-ప్రజలకు సురక్షితమైన నీరు అందేలా ప్రభుత్వం పరిష్కారం చేయాలి**

**-రైట్ టు హెల్త్ ఫోరం అధ్యక్షుడు రాజలింగు మోతే**

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త

ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా రైట్ టు హెల్త్ ఫోరం కార్యాలయంలో వ్యవస్థాపక అధ్యక్షుడు రాజలింగు మోతె బుధవారం రోజున సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జీవరాసులు అన్నింటికి అత్యవసరమైన వాటిలో నీరు ముఖ్యమైనది దురదృష్టవశాత్తు నీరు తీవ్రంగా కలుషితం కావడం ఆందోళనని కలిగిస్తుందని ప్రతి ఒక్కరిని సురక్షితమైన నీరు అందేలా స్థిరమైన పరిష్కారాలను ప్రభుత్వాలు కనుగొనాలి అని, విస్తృతంగా అన్ని ప్రాంతాల్లో పెద్ద ఎత్తున మొక్కలను పెంచాలి. అదేవిధంగా కురిసే ప్రతి నీటి బొట్టును సేకరించి ఇడిసి పట్టి సమర్ధవంతంగా వినియోగించడం పై ప్రభుత్వాలు ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. అలాగే నీటి కొరత స్వచ్ఛత లోపం కారణంగా పిల్లలు వృద్ధులు మహిళలు అధికంగా ప్రభావితం అవుతారన్నారు అని నీటి కొరత కారణంగా మినరల్ వాటర్ అమ్మకాలు విపరీతంగా పెరుగుతున్నాయి అని ఆయన పేర్కొన్నారు. అదే విధంగా మినరల్ వాటర్ కేంద్రాలు వ్యాపార కేంద్రాలుగా మారుతున్నాయి



కాబట్టి నీటిని పొదుపు ఆదా చేయకపోతే, సమర్ధవంతంగా వినియోగించుకోకపోతే రేపటి తరానికి నీటి భరోసా అందరూ అని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఫోరం రాష్ట్ర కార్యదర్శి గుమ్ముల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక కుటుంబాల కోసం ఫిజియోథెరపి యూనిట్

**-శ్రీరాంపూర్ ఏరియా జియం బి.సంజీవ రెడ్డి**

నస్పూర్, ప్రభాతవార్త

సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యమే సంస్థకు ముఖ్యమని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి.సంజీవ రెడ్డి తెలిపారు. బుధవారం ఆర్కే 8 డిస్పెన్సరీలో ఫిజియోథెరపి యూనిట్‌ను ప్రారంభించి మాట్లాడుతూ మోకాళ్ళ నొప్పులు, నడుం నొప్పి ఉన్న ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు ఫిజియోథెరపి యూనిట్ సేవలను వినియోగించుకోని వారి ఆరోగ్యం కాపాడుకోవాలని తెలిపారు. ఫిజియోథెరపి యూనిట్ త్వరగా ప్రారంభం కావాడానికి కృషి చేసిన డివైసిఎంఒ రమేష్‌బాబు, వైద్య సిబ్బందిని జియం అభినందించారు. ఈ కార్యక్రమంలో సేవా అధ్యక్షురాలు రాధాకుమారి, టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షులు సురేందర్ రెడ్డి, ఆఫిసర్ల సంఘ ఏరియా అధ్యక్షుడు అబ్దుల్ ఖాదీర్, ఏరియా ఇంజనీర్ రమేష్ బాబు, డివైసిఎంఒ రమేష్ బాబు, డిజియం(పర్సనల్) అరవిందరావు, ఎస్ఆర్పి ఓసిపి పిఓ పురుషోత్తమ రెడ్డి, డిజియం(సివిల్) శి



రావు, డిజిఎం(ఏరియా స్టోర్స్) సోమశేఖర్, ఇంచార్జ్ ఏరియా సేఫ్టి ఆఫీసర్ కె.వెంకటేశ్వర్ రెడ్డి, పర్చేస్ ఎస్.ఈ చంద్రశేఖర్, ఐటీ సీనియర: ప్రోగ్రామర్ శ్రీనివాస్, డాక్టర్లు వైదవ్యాస్, మురళీధర్, లోక్‌నాథ్ రెడ్డి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ స్వప్న, పిటన కార్యదర్శి రమేష్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల వార్త

## నేడు జాతీయ పంచాయతీ అవార్డుల ప్రధానం

హాజీపూర్, ప్రభాతవార్త

గ్రామాల్లో ఉత్తమ ప్రగతి సాధించిన గ్రామ పంచాయతీలకు జాతీయ పంచాయతీ అవార్డులు-2023ను ఈ రోజు ఇవ్వనున్నట్లు మండల అభివృద్ధి అధికారి అబ్దుల్ హై ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11గంటలకు మండతల ప్రజాపరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అవార్డు గ్రహీతలను షీల్డ్‌తో పాటు సన్మానించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని గ్రామ పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు సమయానికి హాజరు కావాలని కోరారు.

## ఘనంగా భూమి సుపోసన్ కార్యక్రమం

హాజీపూర్, ప్రభాతవార్త




గ్రామ భారతి మంచిర్యాల జిల్లా ఆధ్వరనయంలో హాజీపూర్ మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో బుధవారం భూమి సుపోసన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా సంపర్క పరముక్ కంది కంటే శ్రీనివాస రావు హాజరై, మాట్లాడుతూ రాబోయే రోజుల్లో సేంద్రియ వ్యవసాయం చేసే విధంగా రైతులందరూ అడుగులు వేయాలని రాబోయే తరానికి క్రిమిసంహారక మందులు వాడకాన్ని తగ్గించేలా చేసి సహజ వనరులను వినియోగించి ప్రకృతి వ్యవసాయం వైపు సేంద్రీయ వ్యవసాయం వైపు రైతులందరూ కూడా మరలాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ భారతి జిల్లా అధ్యక్షులు బొలిశెట్టి తిరుపతి, ప్రకృతి సేంద్రియ రైతు బొడ్డు శంకర్, గ్రామ పెద్లఉ లగిశెట్టి వెంకటి, ఏనుగు రాజేశ్వర్ రెడ్డి, మండలంలోని సేంద్రియ రైతులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛమైన త్రాగునీరు అందించుటకు చర్యలు

నస్పూర్, ప్రభాతవార్త

రామగుండం, బెల్లంపల్లి రీజియన్ కార్మికులకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించుటకు సింగరేణి కార్పోరేట్ యాజమాన్యం చర్యలు చేపట్టినట్లు బిఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి సత్తయ్య, శ్రీరాంపూర్ ఏరియా కార్యదర్శి నాతాడి శ్రీధర్ రెడ్డిలు ఒక ప్రకటనలో తెలిపారు. బిఎంఎస్ కార్మికుల పక్షాన చేస్తున్న పోరాటాల ఫలితంగా యాజమాన్యం స్పందించిన రాపిడ్ గ్రావిటి ఫిల్టరైజెషన్(ఆర్జిఎఫ్) ఏఆర్పటు చేయుటకు అంగీకారం తెలిపందన్నారు. వెంటనే అమలు చేయుటకు ఏరియా వారిగా సివిల్ విభాగం ఆఫిసర్లు పర్యవేక్షించి పనులు ప్రారంభించుటకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. స్వచ్ఛమైన త్రాగు నీటీతో కార్మిక కుటుంబాల ఆరోగ్యంగా ఉంటాయన్నారు.

## గనులపై ఉగాది వేడుకలు

నస్పూర్, ప్రభాతవార్త



శ్రీరాంపూర్ ఏరియాలోని వివిధ గనులు డిపార్ట్మెంట్లపై ఉగాది పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎస్ఆర్పి ఓసిపి పై మేనేజర్ వీరయ్య, ఆర్కే 7 గనిపై గ్రూప్ ఏజెంట్ సత్యనారాయణ, మేనేజర్ పాయి ప్రసాద్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించి ఉగాది పచ్చడి పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శోభాకృత్ నామ సంవత్సరంలో ఉద్యోగులందరూ సుసంతోషాలతో కుటుంబ సభ్యులతో గడపాలని గని ప్రమాదాలకు గురి కాకుండా వ్యక్తిగత రక్షణతో పాటు రక్షణ సూత్రాలు పాటిస్తూ ఉత్పత్తిని సాధించాలని సూచించారు.

# కాగజ్‌నగర్ పట్టణ పద్మశాలీ సంఘం కాలసూచిక ఆవిష్కరణ

కాగజ్‌నగర్,ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ పట్టణంలోని ఓల్డ్ కాలనీలో గల శ్రీ ఉమామహేశ్వర మార్కెండేయ దేవాలయంలో కాగజ్‌నగర్ పట్టణ పద్మశాలీ సేవా సంఘం నూతన శ్రీ శోభకృత్ నామ సంవత్సర ఉగాది కాల సూచిక (2023-24) ఆవిష్కరించారు. అనంతరం ఆలయ అర్చకులు పరికిపండ్ల కరుణాకర్ (కన్నయ్య)ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ పట్టణ పద్మశాలీ సేవా సంఘం అధ్యక్షుడు దాసరి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి కొంగ సంపత్‌కుమార్, గౌరవ అధ్యక్షుడు కటుకం మధూకర్, గడదాసు నారాయణ, బూర సమ్మయ్య, ఉపాధ్యాక్షులు పడాల రాజయ్య, నల్ల కృష్ణ, పొట్లబత్తిని సదానందం, వర్కింగ్ ప్రెసిడెంట్ సామల విశ్వేశ్వర్‌రావు, గౌరవ సలహాదారులు గాదె వెంకటయ్య, తౌటం శ్యాంసుందర్, గడదాసు శంకరయ్య, బంక వీరయ్య, సహాయ కార్యదర్శులు దాసరి నారాయణ, సంయుక్త కార్యదర్శులు వెంకట రాములు, రమేష్, సామల సదాశివ్, వార్డు ఇంచార్జి అశోక్, జగదీశ్వర్, రాజన్న, శంకర్, దశరథం, రమేష్, వెంకటరమణ, సుధాకర్, రవీందర్, శ్రీకాంత్, రాజేష్, జానకిరామయ్య, రాజన్న, మహిళా మణులు దాసరి నాగరాణి, వేముల శారద, బింగి రమ్యశ్రీ, ప్రేమలత, లక్ష్మి, పద్మశాలీ కులబాంధవులు, తదితరులు పాల్గొన్నారు.

# భగత్‌సింగ్ వర్ధంతి సభ పోస్టర్ల విడుదల

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :

భగత్‌సింగ్, రాజ్‌గురు,సుఖ్‌దేవ్‌ల 92వ వర్ధంతి సభలజ జయప్రదం చేయాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి పిలుపునిచ్చారు. బుధవారం ఆసిఫాబాద్ పట్టణంలోని ఎస్‌సి బాలుర వసతి గృహంలో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ 92వ వర్ధంతి సభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన



కార్యదర్శి మాట్లాడుతూ మార్చి 23న భగత్ సింగ్ రాజగురు, సుఖదేవుల 92వ వర్ధంతి సందర్భంగా దేశంలో జరుగుతున్న మత విద్వేష, ఉన్మాదమద దాడులకు వ్యతిరేక పోరాట నినాదంతో వర్ధంతి సభలు జరుపుకోవాలని పిలుపున్చిరు. విద్యార్థులు, యువత అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా కోశాధికారి గోలేటి ప్రదీప్, జిల్లా నాయకులు భారత్, సాయి,శ్రీశైలం, హాస్టల్ కమిటి సభ్యులు అజయ్, శివ,వంశీ, వర ప్రసాద్, హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## సేవ్ జర్నలిజం డేను విజయవంతం చేద్దాం

ఆసిఫాబాద్ రూరల్,ప్రభాతవార్త :

మీడియా పట్ల ప్రభుత్వాలు అనుసరిస్తున్న వైఖరిని నిరసిస్తూ సేవ్ జర్నలిజం డేను జయప్రదం చేయాలని టీయూడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్, ప్రధాన కార్యదర్శి సంతప్‌కుమార్‌లు బుధవారం పిలుపునిచ్చారు. మార్చి 23న భగత్‌సింగ్ వర్ధంతిని ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయు) జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యరకమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 11 గంలకు కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించే ఆందోళన కార్యక్రమంలో జిల్లాలోని జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పేర్కొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణి

కాగజ్‌నగర్ టౌన్, ప్రభాతవార్త :



పట్టణంలోని కాపు వాడకు చెందిన అర్జున్ అనారోగ్యంతో బాధ పడుతూ చికిత్స చేయించుకొని వచ్చిన నేపథ్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకోగా అతనికి మంజూరైన 30 వేల రూపాయల చెక్కును బుధవారం కాపు వాడ కౌన్సిలర్ పిరిసింగుల జైచందర్‌తో కలిసి ఎమ్మెల్యే కోనేరు కోనప్ప లబ్దిదారునికి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం లాంటిదని వారు వైద్యం చేయించుకోలేని పరిస్థితిలో ఉన్న వారికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజలకు అందిస్తున్న గొప్ప వరంగా అన్నారు. పేద ప్రజలకు కళ్యాణలక్ష్మి షాది ముబారక్ లాంటి మరెన్నో సేవా కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో వెల్దండి వంశీ, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఊరూరా ఉగాది వేడుకలు

బెజ్జూర్,ప్రభాతవార్త :



బెజ్జూర్ మండలంలో బుధవారం తెలుగు నూతన సంవత్సరం శ్రీ శుభకృత నామ ఉగాది పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లోనూ ప్రజలు వారి వారి ఇండ్లలో ఉగాది పచ్చడి చేసి ఆరగించారు. మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయంలో ఎర్రోజు అనంతచారి పంచాంగ శ్రవణం గావించారు. ఈ సంవత్సరం మొత్తం కాలం ఎలా ఉండనుందో వివరించారు. ఆయా రాశుల వారికి రాశీ ఫలాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన జడ్పీ వైస్ చైర్మన్

కాగజ్‌నగర్ రూరల్,ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ మండలంలోని ఈస్‌గాం చౌరస్తాలో శ్రీవాసవి ట్రేడర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బుధవారం కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండాకాలం దృష్ట్యా ప్రజల దాహార్తి తీర్చేందుకు శ్రీ వాసవి ట్రేడర్స్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ మార్కెట్ కమిటి చైర్మన్ కాంస శ్రీనివాస్, ఈస్‌గాం సర్పంచ్ మల్లేష్, ఎంపీటిసి కుమార్, వ్యాపారవేత్త పుల్లూరి శ్రీనివాస్, కొల్లేటి శివప్రసాద్, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన పీఆర్‌టియూ నాయకులు

కాగజ్‌నగర్,ప్రభాతవార్త :



ఉగాది పర్వదినం సందర్భంగా సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్పను బుధవారం పీఆర్‌టియూ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టియూ తెలంగాణ రాష్ట్ర అసోసియేటివ్ అధ్యక్షుడు కటుకం మధూకర్, జిల్లా గౌరవ అధ్యక్షుడు పార్వతి రాజేశ్, జిల్లా అధ్యక్షుడు తౌటం శ్యాంసుందర్, ప్రధాన కార్యదర్శి సుధాకర్, జిల్లా కోశాధికారి చిలుకూరి రవీందర్, జిల్లా ఉపాధ్యాక్షుడు మాదాసు శ్రీనివాస్, కాగజ్‌నగర్ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి స్వామి, దహెగాం మండల అధ్యక్షుడు మారుతి, తదితరులు పాల్గొన్నారు.

కుమురంభీం ఆసిఫాబాద్



వార్త

## ఈస్‌గాం శివమల్లన్న దేవాలయంలో పంచాగ శ్రవణం

కాగజ్‌నగర్ రూరల్,ప్రభాతవార్త :





కాగజ్‌నగర్ మండలంలోని ఈస్‌గాం శివ మల్లన్న దేవాలయంలో శోభకృత్ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని వేద పండితులు నరహరి శర్మచే పంచాగ శ్రవణం చేశారు. శ్రీ శోభకృత నామ సంవత్సరంలో అందరిలోనూ సుఖసంతోషాలను, ఆయురారోగ్యాలను నింపాలని ఆకాంక్షించారు. అనంతరం ఈస్‌గాం గ్రామ సర్పంచ్ మల్లేష్ వేద పండితులు నరహరి శర్మను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఇందారపు రాజేశ్వర్‌రావు, ఆలయ ఈఓ గర్రెపల్లి వేణుగోపాల్ గుప్తా, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది పచ్చడి పంపిణి

ఆసిఫాబాద్ రూరల్,ప్రభాతవార్త :



శుభకృత్ ఉగాది పండుగను పురస్కరించుకొని బీసి సంక్షేమ సంఘం నాయకులు ఉగాది పచ్చడిని పంపిణి చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని బీసి సంఘం కార్యాలయం ఎదుట ప్రత్యేకంగా తయారు చేసిన ఉగాది పచ్చడిని ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రూప్‌నర్ రమేష్ మాట్లాడుతూ ఉగాది పండుగను ప్రతీ ఒక్కరు సుఖసంతోషాలతో ఆనందంగా జరుపుకోవాలని ఆయన కోరారు. అదే విధంగా రైతులు పండించిన పంటలకు మద్దతు ధర ఉండాలని, పాడి పశు సందప అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం ఉపాధ్యాక్షుడు పురుషోత్తం బాలేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి గాజుల జక్కయ్య, జిల్లా కార్యదర్శి మిట్ట తిరుపతి, జిల్లా రైతు సంగం అధ్యక్షుడు వైరాగడే మారుతి పటేల్, ఎస్టీయు జిల్లా అధ్యక్షుడు సంజయ్ కుమార్, బీసి సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు సిరికొండ సాయి కృష్ణ, ఆరె సంఘం జిల్లా ఉపాధ్యాక్షుడు బిక్కాజీ, ఏఎంసీ వైస్ చైర్మన్ గుకుం ప్రహ్లాద్, మీరు సంఘం జిల్లా నాయకుడు రాపర్తి నరేష్, తేలి సంఘం నాయకుడు మెంగ్రే బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉగాది వేడుకలు

రెబ్బెన,ప్రభాతవార్త :



శ్రీ సీతారామాంజనేయ దేవస్థానంలో శ్రీ శుభకృత్ నామ సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని రెబ్బెన గ్రామంలోని శ్రీ సీతారాంజనేయ దేవస్థానంలో రెబ్బెన మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు ఉగాది ప్చడిని స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జై హనుమాన్ భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ వార్త
మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్

# పూలాజీ బాబా మార్గంలో నడుచుకోవాలి

**-పూలాజీ బాబా ధ్యాన కమిటీ అధ్యక్షులు కాటిపెల్లి సురేష్‌రెడ్డి**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

ఆధ్యాత్మిక గురువు పూలాజీ బాబా మార్గంలో నడుచుకోవాలని, ధ్యాన్యంతోనే ఆనందమే జీవితం సాగుతుందని పూలాజీ బాబా ధ్యాన కమిటీ అధ్యక్షులు కాటిపెల్లి సురేష్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని కాటిపెల్లి అశోక్‌రెడ్డి ఇంట్లో నిర్వహిస్తున్న సప్తా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా



ఉండేందుకు ధ్యానం చేయాలని కోరారు. అదేవిధంగా మాంసాహారం తినడం వల్ల అనేక వ్యాధులు ప్రబలుతున్నాయని, ప్రతి ఒక్కరూ శాకాహారం భుజించాలన్నారు. కొంత మంది క్షణికావేశంలో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. క్షణికావేశాన్ని అరికట్టడం ధ్యానంతోనే సాధ్యమన్నారు. ప్రతి ఒక్కరూ శ్వాస మీద ద్యాస పెట్టి ధ్యానం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షులు నీలగిరి అశోక్, కాటిపెల్లి అశోక్‌రెడ్డి, కార్యవర్గ సభ్యురాలు సునీతారెడ్డి, రాధమ్మ, ఇందిరామ్మ, భోజమ్మ, లక్ష్మీ, భూమన్న, కేశవ్, రాకేష్, పోచన్న పాల్గొన్నారు.

## క్రీడలతో మానసికోల్లాసం

**- తెలంగాణ రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి, బలరాం జాదవ్**

నేరడిగొండ, ప్రభాతవార్త:



క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని తెలంగాణ రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ అన్నారు. ఇచ్చోడ మండలంలోని ఆడెగాం(కె) గ్రామంలో బుధవారం ఉగాది సందర్భంగా జై భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా బలరాం జాదవ్ మాట్లాడుతూ యువకులు క్రికెట్ పోటీలను సద్వినియోగం చేసుకొని రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయిల్లో రాణించాలన్నారు. క్రీడల పట్ల యువత ఆసక్తిని పెంచుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పంచాంగ శ్రవణం

బోథ్, ప్రభాతవార్త:



మండలంలోని కన్గుట్ట, కౌటా గ్రామాల్లో బుధవారం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని శోభకృత్ నామ సంవత్సర ఫలితాలను ఆయా గ్రామాల్లోని హనుమాన్ ఆలయాల్లో నిర్వహించారు. ఈసందర్భంగా వేద పండితులు నమలికొండ సంతోష్‌కుమార్ శర్మ, పంచాంగ ఫలితాలను వివరించారు. గ్రామంలో గ్రామ పెద్దలు పంచాంగ ఫలితాలను తెలుసుకొని, అనంతరం ఆశీర్వచనాలను పొందారు.

## ఘనంగా ఉగాది వేడుకలు

హాజీపూర్, ప్రభాతవార్త



తెలుగు నూతన సంవత్సరాది ఉగాది పర్వదినాన్ని బుధవారం మండలంలో ఘనంగా జరుపుకున్నారు. హాజీపూర్ మండల వ్యాప్తంగా రైతన్నలు ఉదయాన్నే తమ తమ వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లి భూమాతకు, ఎడ్లకు ప్రత్యేక పూజలు చేసి తమ వ్యవసాయ పనులకు శ్రీకారం చుట్టారు. మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో ఆలయల్లో ర్పజలు అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేసిన అనందరం షడ్రుచులతో చేసిన పచ్చడిని సేవించారు. అనంతరం ఆనవాయితీ ప్రకారం సాయంత్రం వేళ్లల్లో ప్రముఖ ఆలయాల్లో ఆలయ అర్చకులు, వేద పండితుల ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం భావించగా గ్రామస్థులు చేరుకొని తమ భవిష్యత్తులో జరిగే మంచి చెడుల గురించి పండితులు తెలిపిన జ్యోతిష్య శ్రవణాన్ని తిలకించారు.

## రామాలయ నిర్మాణానికి నగదు విరాళం అందజేత

తాంసి, ప్రభాతవార్త:



మండలంలోని కప్పర్ల గ్రామంలో నూతనంగా చేపడుతున్న రామాలయ నిర్మాణానికి విరాళలు సేకరిస్తున్నారు. ఇందులో భాగంగా గ్రామానికి చెందిన ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని లక్ష్మీ నరసింహ మెడికల్ యజమాని బారే నగేష్ (బారే మల్లేష్) ఇటీవల రామాలయ నిర్మాణానికి తనవంతుగా రూ.51వేలు విరాళం ఇస్తానని తెలియజేశారు. అయితే బుధవారం తన వంతుగా రూ.51వేలు నగదు విరాళాన్ని గ్రామస్తులకు, రామాలయ నిర్మాణ కమిటీకి అందజేసి తన ఉదారతను చాటుకున్నారు. ఈసందర్భంగా ఆయనకు గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నగదు స్వీకరించిన వారిలో గ్రామస్తులు, రామాలయ నిర్మాణ కమిటీ సభ్యులు, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు ఉన్నారు.

## తీన్మార్ మల్లన్న అక్రమ అరెస్ట్‌కు నిరసనగా రాష్ట్ర ప్రభుత్వం దిష్టి బొమ్మ దగ్ధం

బెల్లంపల్లి, ప్రభాతవార్త



తీన్మార్ మల్లన్న, సుదర్శన్ గౌడ్, విఠల్ అక్రమ అరెస్టులకు నిరసనగా తాండూర్ మండలం రేచిని గ్రామ పంచాయతీలోని యువత గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట రాష్ట్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాలను, అక్రమాలను అవినీతిని, ప్రజా వ్యతిరేక విధానలను ప్రశ్నిస్తున్న జర్నలిస్టులు, తెలంగాణ ఉద్యమకారులు తీన్మార్ మల్లన్న, విఠల్, సుదర్శన్ గౌడ్లను చట్టవిరుద్ధంగా బంధించడం రాష్ట్ర ప్రభుత్వ నీతిమాలిన చర్య అని మండిపడ్డారు. కేసిఆర్ తొత్తులుగా వ్యవహరిస్తున్న కొంతమంది పోలీస్ అధికారులు ఖాకీ దుస్తులు వేసుకుని కంత్రి పనులు చేస్తున్నారని ధ్వజమెత్తారు. చట్ట వ్యతిరేక పనులు చేసే అధికారులు కోర్టుల చుట్టూ తిరగక తప్పదని, ప్రజలు బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపే రోజులు దగ్గర పడ్డాయని హెచ్చరించారు. అక్రమంగా అరెస్ట్ చేసిన తీన్మార్ మల్లన్న, సుదర్శన్ గౌడ్లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదే శ్రీనివాస్, బామనపెల్లి ఆనంద్, రాజ్‌కుమార్, మనోజ్,ప్రశాంత్,రవి తేజ, సోమయ్య, మధు, తాళ్ళపల్లి భాస్కర్ గౌడ్, సాయి, మల్లేష్, గణేష్, చంద్రకాంత్, శంకర్, ప్రవీణ్, వంశీ, గౌరయ్య, దేవాజి, కళ్యాణ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జామిడిలో చలివేంద్రం ఏర్పాటు

తాంసి, ప్రభాతవార్త:



మండలంలోని జామిడి గ్రామంలో స్టార్ జాగృతి యూత్ ఆధ్వర్యంలో బుధవారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా యూత్ అధ్యక్షులు హరిప్రసాద్ మాట్లాడారు. పెరుగుతున్న ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో యూత్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కుట్టు మిషన్‌ల పంపిణీ

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



తలమడుగు మండలంలోని రుయ్యాడి గ్రామంలో డ్రీమ్ స్వచ్ఛంద సంస్థ కుట్టు మిషన్ శిక్షణ తీసుకున్న ఐదుగురు మహిళలకు బుధవారం జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు సేవలు చేస్తూ ఆదర్శంగా నిలువాలని కోరారు. చిన్న సంస్థలకు మేము సహకారంగా ఉంటామని తెలిపారు. ప్రజలు శ్రేయస్సు కోసం మేము ఎక్కడికైనా మీతో వస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోతారెడ్డి, డ్రీమ్ సంస్థ చైర్మన్ చిలుకూరి సమతారెడ్డి, పీడీ బోండ్ల కృష్ణారెడ్డి, కో ఆర్డినేటర్ కుమ్ర జంగుబాయి, నిట్యాడి అశోక్, ఎంపీటీసీ వెంకన్న యాదవ్, టి. గంగాధరెడ్డి, ఉడుగు రాకేష్, బాలాజీ, కె.వెంకటేష్ పాల్గొన్నారు.

## ఉగాది వేడుకల్లో పాల్గొన్న పాయల శంకర్

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



పట్టణంలోని వడ్డెర కాలనీలోని గల హనుమాన్ ఆలయంలో బుధవారం ఉగాది సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు పాలయ శంకర్ ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శోభకృత్ నమ సంవత్సరం మన అందరి జీవితాల్లో సుఖ శాంతులు, ఆయురారోగ్యాలు నింపాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నానన్నారు. అనంతరం కానీ వాసులు పాయల శంకర్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. అందరికీ హిందూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు ఆకుల ప్రవీన్; రత్నాకర్‌రెడ్డి, మెస్రం కృష్ణ శంకర్, నారాయణ పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

హాజీపూర్, ప్రభాతవార్త



మండలంలోని ముల్కల్ల గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన ఇంటి నిర్మాణానికి గ్రామానికి చెందిన గ్రామ పెద్దలు గొనె సతీష్ రావు, సర్పంచ్ మంచాల శ్రీనివాస్, ఎంపీటీసీ గడ్డం లతశ్రీ-తిరుపతి ఆర్థిక సమాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. వివరాల్లోకి వెళ్తే ముల్కల్ల గ్రామానికి చెందిన బుదారావు కళల-రాములు ఇంటి నిర్మాణం చేపడుతూ ఆర్థిక ఇబ్బంది పడుతుండటంతో విషయం తెలుసుకున్న ముల్కల్ల గ్రామ పెద్దలు గోనె సతీష్ రావు రూ.20 వేలు, సర్పంచ్ మంచాల శ్రీనివాస్ రూ.15వేలు(ఇటుకకు), ఎంపీటీసీ గడ్డం లతశ్రీ-తిరుపతి రూ.5వేలను మొత్తంగా (రూ.40 వేల రూపాయలను బుధవారం బుదారావు కళల-రాములు ఇంటికి వెళ్ళి మానవతాదృకృథంతో డబ్బులు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మంచాల శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో గ్రామ పర్యటనలో భాగంగా రాములు ఆరోగ్య, కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగో లేదని తెలిసిందన్నారు. ప్రస్తుతానికి రెండు రేకులు మాత్రమే వేసుకొని జీవనం గడుపుతున్నాడని పేర్కోన్నారు. దీంతో మానవతాదృకృథంతో ఇంటి నిర్మాణానికి తమకు తోచిన ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు. ఈ విషయం ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వం తరుపున మరింత సహాయం అందేలా ప్రయత్నం చేస్తామని పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ముఖ్య నాయకులు వార్డు మెంబర్లు, యువకులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉగాది పండుగ వేడుకలు

బెల్లంపల్లి, ప్రభాతవార్త



శ్రీశోభకృత్ నామ సంవత్సరం పురస్కరించుకొని బుధవారం రోజున బెల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు పూజా కార్యక్రమం నిర్వహించి శ్రీనివాస చారి పంతులు పంచాగం తెలియచేయడం జరిగింది. తదుపరి బెల్లంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నాతరి స్వామి మాట్లాడుతూ సమాజంలోని ప్రతి ఒక్కరూ ఏడాదంతా సుఖ శాంతులతో వర్ధిల్లాలని, సకాలంలో వానలు కురిసి పాడి పంటలతో రైతులు వర్ధిల్లాలని, పల్లెలు కళకళలాడాలని కోరుకుంటూ బెల్లంపల్లి నియోజవర్గ ప్రజలందరికి శోభకృత నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఓబీసి రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి ప్రభాకర్, కంకటి శ్రీనివాస్, బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు, తొంగల మల్లేష్, బండి లక్ష్మణ్, ముడిమాడుగుల మహేందర్, రోహన్ కన్నెపల్లి మండల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ పట్టణం అధ్యక్షులు ఆకాష్, ఆదర్శ్ వర్ధన్ ఎన్.ఎస్.యు.ఐ జిల్లా అధ్యక్షులు, ఎండి గౌస్, కనుకుంట్ల రాజేష్, సాయి కిరణ్, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది కవితా పోటీల్లో లక్షెట్టిపేట పట్టణానికి చెందిన రాజేశ్వరరావుకి బహుమతి

లక్షెట్టిపేట, ప్రభాతవార్త

సహరి సమగ్ర వారపత్రిక వారు నిర్వహించిన శోభాకృత్ ఉగాది కవితల పోటీల్లో పట్టణానికి చెందిన ప్రముఖ కవి, సాహితి స్రవంతి లక్షెట్టిపేట కోశాధికారి లేదాళ్ళ రాజేశ్వరరావు బహుమతిని గెలుచుకున్నారు. వీరు రచించిన వివర్ణ కల అనే కవితకు గాను ఈ అవార్డు దక్కింది. త్వరలో జరుగబోయే బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో ఈ బహుమతిని అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గతలంలో కందిలి మౌనమూర్తి అనే పేర్లతో రెడు కవితా సంపుటాలను ఆవిష్కరించిన రాజేశ్వరరావు త్వరలో అమ్మకో జత చెప్పులు కొనాలి అనే పేరుతో మూడో కవితా సంపుటిని తీసుకరానున్నారు. ప్రచురించిన రెండు కవిత సంపుటాలకు అనేక అవార్డులు గెలుచుకున్న వారు అనేక కవితల పోటీల్లో సైతం పాల్గొని బహుమతులు గెలుపొందడం విశేషం. ఈ సందర్భంగా సాహితి స్రవంతి అధ్యక్షులు శ్రీమతి ల్యాదాల గాయత్రి, ప్రధాన కార్యదర్శి నూటెంకి రవీంద్ర, కవుల గోపగాని రవీందర్, ర ఆచకొండ శ్రీనివాస్, వేకంక చక్రవర్తి, కందుల తిరుపతి, సుబ్బాయమ్మ, జయ, భారతి తదితరులు రాజేశ్వరరావుకు అభినందనలు తెలియజేశారు.

## నేడు వేంపల్లిలో మేకల సంత వేలం

హాజీపూర్, ప్రభాతవార్త

మండలంలోని వేంపల్లి మేకల సంత బహిరంగ వేలంను నేడు ఉదయం 10గంటలకు నిర్వహించనున్నట్లు సర్పంచ్ వోలపు శారద, కార్యదర్శి సత్తు ప్రతిభ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 18వ తేదీన నిర్వహించిన వేలంలో దక్కించుకున్న మొదటి,రెండో వేలం పాటదారులు ఇద్దరు కూడా సకాలంలో డబ్బులు చెల్లించని కారణంగా తిరిగి రెండోసారి మేకల సంత వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా ఉగాది పండుగ వేడుకలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

నిర్మల్ జిల్లాలోని నర్సాపూర్ గ్రామంలో బుధవారం రోజున ఘనంగా శోభకృత్ నామ ఉగాది వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పెద్ద హనుమాన్ ఆలయంలో, వీరహనుమాన్ ఆలయంలో స్థానిక బోయివాడలలోని హనుమాన్ ఆలయాల వద్ద ప్రతీయేటా లాగే నూతన జెండాను పూజారి నరహరి పంతులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎ.రాంరెడ్డి, ఎంపిటిసి మల్లేష్, ఎంపిపి రేఖ రమేష్, ఇతర వార్డు సభ్యులు, నాయకులు స్థానిక భజన మండలి సభ్యులు, గ్రామ యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సిపిఐ సీనియర్ నాయకురాలు మృతి

చిలుకూరు, మార్చి 22 ప్రభాతవార్త ;



మండలంలోని జెర్రిపోతుల గూడేం సిపిఐ పార్టీ గ్రామ కార్యదరి శ కాంపాటి వెంకటయ్య తల్లిగారైన సిపిఐ సీనియర్ నాయయకురాలు కాంపాటి హన్మంతతమ ్మ ఆనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. ఆమె మృతి పట్ల సిపిఐ రాష్ర కార్యవర్గసభ్యులు గన్నా చంద్రశేఖర్ బౌతికగాయాని ్ద సందర్శించి నివాళులర్పిపంచారు. హన్మంతమ్మ మృతి సిపిఐ పార్టికితీరనిలోటని ఆమె చెసిన సేవలను కొననియాడారు. మృతురాలి కుటంభసభ్యులను సానుభూతిని తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో సిపిఐ మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు, సంద్యాల రామిరెడ్డి, కాంపాటి వెంకటయ ్య, రెమిడాల రాజు, మొక్క రమేష్,మోదుగు రంగారెడ్డిలున్నారు.

## యువత సమాజసేవలో కీలక పాత్ర పోషించాలి

మిర్యాలగూడ రూరల్, మార్చి 22 ప్రభాతవార్త



మిర్యాలగూడ పట ్టణానికి చెందిన బిఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్ నర్రా ముకేష్చౌదరి యువతకు మార ్గదర్శిగా నిలిచారని ప్రఖ్యాత సోషల్ సరీ ్వస్ అర ్గనైజర్, హ్యూమన్ రైట్ ్స డిఫెండర్ హామీద్ షేక్ అభివరి ్ణంచారు. పవిత్ర రంజాన్మాసంలో 10మంది ముస్లీం కుటుంబాలకు సేమియా కిటు ్ల పంపిణీ చేసేందుకు అయన ముందుకు రావడం అభినందనీయమన్నారు. బుధవారం స్థా ్నిక ప్రభుత ్వ జూనియర్ కళాశాలలో ముకేష్చౌదరి అరి ్థక సహకారంతో అందజేసిన కిట్లను హామీద్షేక్ పంపిణీ చేశారు. రంజాన్ ఉపవాస దీక్షలను ముస్లీం సోదరసోదరీమణులు అత్యంత భకి ్త శ్రద ్ధలతో నిర ్వహించాలన్నారు. యువత సమాజసేవలో కీలక పాత్ర పోషించా లన్నారు. ఈ కార్యక్రమంలో మసూద్, సరా ్ధర్, జానీపాషా తదితరులు పాలొ ్గన్నారు.

## శ్రీ సీతారామాంజనేయ స్వామి కళ్యాణోత్సవ ఆహ్వానపత్రికల విడుదల

ఖానాపూర్, ప్రభాతవార్త :

ఖానాపూర్ పట్టణం శ్రీరామ్నగర్ కాలనీలోని శ్రీశ్రీశ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానంలో సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం, రథోత్సవం, జాతర ఆహ్వాన పత్రికలనఉ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఉగాది పర్వదినం రోజున ఆలయ కమిటి సభ్యులతో కలిసి ఆహ్వాన పత్రిక పోస్టర్లను ఖానాపూర్ మున్సిపల్ చైర్మెన్ అంకం రాజేంధర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి సభ్యులు మాట్లాడుతూ ఈనెల 30వ తేది గురువారం రోజున ఉదయం 11.30 గంటలకు స్వామివారి కళ్యాణ మహోత్సవం, సాయంత్రం 6 గంటల నుంచి జాతర జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జన్నారపు విజయలక్ష్మి శంకర్, నాయిని స్రవంతి సంతోష్, ఆలయ కమిటి సభ్యులు సతీష్రావు దేశ్పాండే, హిందూ ఉత్సవ సమితి వ్యవస్థాపకులు అల్లాడి వెంకటేశ్వర్లు, లాండేరి కిషన్, అయిందాల జనార్ధన్, పల గంగాధర్, గడపచందు, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రంలో, రాష్టంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

చిట్యాల రూరల్, మార్చి 22 ప్రభాతవార్త



దేశ రాజకీయాల్లో భారత్ జోడో యాత్ర గుణాత్మక మార్పులు తీసుకువస్తుందని దీంతో కేం ద్రం, రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ పార్టీయేనని టిపిసిసి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ అన్నారు. శోభకృత్ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామ శాఖ అధ్యక్షుడు బోయపల్లి వెంకన్నగౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్టీ గ్రామ నూతన కార్యాలయాలన్ని ఆయన పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహాతో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని ఆయన మాట్లాడారు. ఎన్నికల హామీలు నెరవేర్చడంతో విఫలమైన బిఆర్ఎస్కు తగిన గుణపాఠ ం చెప్పేందుకు ప్రజలు సిద ్ధంగా ఉన్నారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కందాటి రమేష్రెడ్డి, వార్డు సభ్యులు మామిడి నగేష్గౌడ్, మాజీ సర్పంచ్లు బోయపల్లి స్వామి, లక్ష్మయ్య, నందిపాటి మహేష్, మెట్టు అశోక్, మైసయ్య, ఇద్దయ్య, శిరస్సు ముత్యాలు, కొత్త నాగరాజు, మామిడి ప్రశాంత్, బోయ లింగస్వామి, మధు, శ్రావణ్, ఉమర్, సురేష్, నరేష్; చందు, షరీఫ్, సాయిరాం, పందిరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెల చోరీకి పాల్పడ్డ గుర్తు తెలియని దుండగులు

బీబీనగర్, మార్చి 22 ప్రభాతవార్త



బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామానికి చెందిన కడెం సత్తయ్యకు చెందిన 30 గొర్రెలను మంగళవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడినట్లు గొర్రెల, మేకల పెంపకం దారుల సంగం మండల అధ్యక్షులు సోం రమేష్ తెలిపారు. ఈ మేరకు బుధవారం పెంపకం దారుడిని పరమార్శించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సుమారు రూ.1.50 లక్షల విలువచేసే గొర్రెలను గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారన్నారు. ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కడెం బక్కయ్య, బాలనర్సింహా, చింతల సుదర్శన్రెడ్డి, మైసయ్య, నాగేష్, సత్తయ్య, మల్లయ్య, బాబు తదితరులున్నారు

# ఒక ప్రత్యేకమైన గుర్తింపునిచ్చే పండుగ ఉగాది

**-ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగురామన్న**

**- భక్తులకు ఉగాది పచ్చడి పంపిణీ**

**- ఎమ్మెల్యేకు ఘన సన్మానం**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

ఆచారాలు, కట్టుబాట్లను పాటిస్తూ తెలుగు వారికంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపునిచ్చే పండుగ ఉగాది అని ఎమ్మెల్యే జోగురామన్న అన్నారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ రామకృష్ణ సేవ సమితి ఆధ్వర్యంలో స్థానిక వినాయక్‌చౌక్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా స్వామి వివేకానంద విగ్రహానికి పూల మాలలు వేసి ప్రత్యేక పూజలు జరిపారు.



అనంతరం ఎమ్మెల్యేను సేవా సమితి సభ్యులు ఘనంగా సత్కరించారు. అనంతరం భక్తులకు ఉగాది పచ్చడి, గూడాలను పంపిణీ చేసి పండుగ విశిష్టతను తెలియజేశారు. ఈమేరకు ఎమ్మెల్యే జోగురామన్న మాట్లాడుతూ పేరుకు తగ్గట్లే ఈ ఏడాది శోభాయమానంగా, శుభప్రదంగా ఉంటుం దని జ్యోతిష్య శాస్త్రం చెబుతుందన్నారు. వర్షాలు బాగా కురిసి అధిక దిగుబడులు రావాలని ఆకాం క్షించారు. ఉగాది పండుగకు విశేషమైన ప్రాధా న్యత ఉందన్నారు. ఈరోజు సేవించే ఉగాది పచ్చడి ఆరోగ్యానికి ఎంతో మంచిదని పేర్కొన్నారు. జీవితంలో వచ్చే కష్ట నష్టాలు, సుఖ దుఖాలును తట్టుకొని నిలబడి ఉండాలన్న సందేశాన్ని ఇస్తుందని వెల్లడించారు. భక్తుల కోసం ఇటువంటి కార్యక్రమాన్ని చేపడుతున్న సమితి సభ్యు లకు అభినందనలు తెలియ జేశారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, సేవా సమితి అధ్య క్షులు ఆరే భూమన్న, ప్రధాన కార్యదర్శి కోరెడ్డి లెనిన్, సంయుక్త కార్యదర్శి లస్మయ్య, సభ్యులు హనుమాండ్లు, కోటేశ్వ రరావు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా ప్రాంగణాలకు జాగలు కరువు

**-కనుమరుగువుతున్న సాంప్రదాయ క్రీడలు**

**-గ్రామాల్లో సర్కారు స్థలాలు లేక ఇబ్బంది**

**-పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు**

**-ఇబ్బందుల్లో క్రీడాకారులు**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

మొదటి పేజీ తరువాయి :

మార్కులు.. ర్యాంకులు పోటీ ప్రపంచంలో ఆటలకు ఆదరణ కరువైంది. విద్యార్థి దశ నుంచే క్రీడాకారులను తీర్చిదిద్దాల్సి ఉండగా ఏ పాఠశాలల్లో అలాంటి ప్రయత్నం జరగడం లేదు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుంది. మరి వారు రాణించాలంటే పాఠశాల స్థాయిలోనే పునాదులు పడాలి. ఆ దిశగా సాధన చేసేందుకు ప్రధానంగా మైదానాలు, క్రీడా పరికరాలు అందుబాటులో ఉండాలి. కానీ ప్రస్తుతం మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో అవి కనిపించవు. తలమడుగు మండల కేంద్రంలో 28 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఎక్కడ కూడా సరైన ఆట స్థలాలు, గ్రౌండ్‌లు లేక యువకులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆయా గ్రామాల్లో చిన్న చితక మైదానాలు ఉన్నా మండల కేంద్రంలోని అయితే యువకులు, విద్యార్థులు ఆడుకోవడానికి గంటేడు భూమి కూడా లేకుండా పోయింది. మండల కేంద్రంలో ప్రభుత్వ స్థలాలు లేకపోవడం ముఖ్య ఉద్దేశ్యం. గతంలో కూడా మండల కేంద్రానికి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ఇక్కడ వచ్చిన సరైన ప్రభుత్వ స్థలం



లేక పోవడంతో మండలంలోని సాయిలింగి గ్రామానికి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం తరలిపోయింది. ఇలా ఒక్కటి, రెండు కాదు.. ప్రభుత్వ స్థలం లేక పోవడం వల్ల ప్రజలకు ఉపయోగపడే కొన్ని భవనాలు, గ్రౌండ్ వచ్చిన స్థలం లేదని వెనక్కి వెళ్ళిపోయిన ఘటనలు కూడా ఇక్కడ ఉన్నాయి. ఎక్కడైనా ఆటల పోటీలు నిర్వహించిన సందర్భంలో ఆ కార్యక్రమాలకు హాజరయ్యే ప్రజాప్రతినిధులు, అధికారుల క్రీడలతోనే మానసికోల్లాసం కలుగుతుందని, పోటీతత్వం పెరుగుతుందని, శక్తి సామర్థ్యాలు బలపడతాయని ఉపన్యాసాలతో ఉదరగొడతారు. కానీ ఏనాడైన అసలు ఆడుకునేందుకు మైదాన స్థలాలు లేవని అనరు. ఆటలు ఆడించేందుకు ఉపాధ్యా యులు అవసరమని ఎవరూ నోరు మెదపరు. అదిచేస్తే బాగుం టుంది... ఇది చేస్తే బాగుం టందని ఊకదంపుడు ఉపన్యాసాలిస్తారు. అసలు విషయమే మరిచిపోతారు. క్రికెట్ ఆడాలంటే కనీసం రెండు ఎకరాల స్థలం ఆవసరం కానీ ఇక్కడ చూస్తే ప్రభుత్వ భవనాలకే నోచుకోలేని మండల కేంద్రంగా పేరుగాంచింది. మరి యువకుల కోసం ఆటలలో రాణించాలంటే ఎవరి గ్రామంలో వారు మినీ స్టేడియాన్ని ఏర్పాటు చేసుకోవాలని ప్రభుత్వాలు అంటున్న మాటలే తప్ప మాకు ఇప్పటి వరకు ఏ గ్రౌండ్ అయినా దాఖలు లేవని తలమడుగు గ్రామ యువకులు, విద్యార్థులు వాపోతున్నారు. ఇకనైనా మత పద్దతి మార్చుకొని క్రీడాకారులకు ప్రోత్సాహం అందించేందుకు ముందుకు రావాలని పలువురు కోరుతున్నారు.

# అంజనీపుత్ర క్యాలండర్ ఆవిష్కరణ

**-అంజనీ పుత్ర చైర్మన్ గుర్రాల శ్రీధర్**

మంచిర్యాల, ప్రభాతవార్త



అంజనీ పుత్ర రియల్ ఎస్టేట్స్ సంస్థ 2023 వార్షిక క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ బుధవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని సున్నం బట్టి వాడలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో చైర్మన్ గుర్రాల శ్రీదర్, ఎండీ రవిల చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం శోభాకృత్ నామ ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంజనీ పుత్ర సంస్థ చైర్మన్ గుర్రాల శ్రీధర్, ఎండీ పిల్లి రవి మాట్లాడుతూ జిల్లాలో అత్యంత విశ్వసనీయంగా, కస్టమర్ల సంక్షేమం కోసం పనిచేసే ఏకైక సంస్థ అంజనీపుత్ర అని అన్నారు. ఉన్నతమైన లక్ష్యాల కోసం నీతి నిజాయితీగా పని చేసి ప్రతి ఒక్కరూ అభివృద్ధి చెందాలన్నారు. జీవితంలో అనుకున్నది సాధించాలంటే మంచితనంతో పాటు సామాజిక సేవాకార్యక్రమాలలో భాగస్వాములు కావాలన్నారు. రానున్న రోజుల్లో సంస్థ ఉత్తర తెలంగాణ వ్యాప్తంగా మరింత విస్తృతం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంజనీపుత్ర డైరెక్టర్లు గంటుల సంతోష్, సూరినేని కిషన్, దొమ్మటి తిరుపతి, గుర్రాల సురేష్, పూసాల వెంకన్న, కాసర్ల సదానందం తదితర అంజనీపుత్ర సభ్యులు పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

నస్పూర్, ప్రభాతవార్త



నస్పూర్ మున్సిపాలిటీలోని సీతారాంపల్లికి చెందిన సురమిల్ల జీవన్(35) అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు సిసిసి నస్పూర్ ఎస్ఐ రవికుమార్ తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం సురమిల్ల జీవన్ సెంట్రింగ్ పని చేసుకుంటు జీవిస్తున్నాడని అతనికి 15 సంవత్సరాల క్రితం వివాహం జరుగగా ఒక కూతురు ఉందన్నారు. గత కొంత కాలంగా ఆర్థిక ఇబ్బందులతో సతమతం అవుతూ కూతురు చదువు, భవిష్యత్తు గురించి దిగులు పడుతూ మానసికంగా కృంగిపోయాడని, ఈ నెల 20న ఫోన్ ఇంట్లో పెట్టి ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్ళిపోయాడని, అతని భార్య అనూష ఈ నెల 21న ఫిర్యాదు చేయడంతో మిస్సింగ్ కేసే నమోదు చేశామన్నారు. బుధవారం సీతారాంపల్లి శివారులో గోదావరి నది ఒడ్డున చనిపోయి ఉండగా గ్రామ జాలర్లు చూసి సమాచారం ఇచ్చారని తెలిపారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నమన్నారు.

# రైతే దేశానికి వెన్నుముక

**- ఎమ్మెల్యే తనయుడు విశ్వజిత్ నాయక్**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



రైతే దేశానికి వెన్నుముక అని బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు తనయుడు విశ్వసిత్ నాయక్ అన్నారు. బుధవారం ఉగాది పర్వదిన సందర్భంగా వారి వ్యవసాయ పొలంలో ఆరుకొని వ్యవసాయ పొలంలో ఎండ్లతో వ్యవసాయ పొలాన్ని పంట పొలంగా మార్చడానికి మొదట చేసే పద్దతి ఎడ్లతో చేశారు. అనంతరం పొలంలో ప్రత్యేక పూజలు చేపట్టారు.

# పండుగలను ఘనంగా జరుపుకోవాలి

**-ఎమ్మెల్యే జోగురామన్న**

**-శోభకృత నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



భారత దేశ సాంస్కృతి సాంప్రదాయాలను హిందూ ధర్మాలను ప్రతి పండగను ఇలాగే ఘనంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే జోగురామన్న అన్నారు. జిల్లా కేంద్రంలోని సనాతన హిందూ ధర్మంలో ఉగాది పండగ ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడిని సేవించడం సాంప్రదాయంగా వస్తుందని, ఆరోగ్యానికి కూడా చాలా మంచిదన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుభకృత నామ సంవత్సర ఉగాది పండుగ పురస్కరించుకొని జిల్లాలోని ప్రసిద్ధి ఆలయాలలో పూజలు చేపట్టారు. పట్టణంలోని శ్రీరామచంద్ర గోపాలకృష్ణ మఠంలో ప్రత్యేక పూజలు చేస్తూ మఠాధిపతి యోగానంద సరస్వతీతో కలిసి శోభకృత నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, డీఎస్పీ ఉపేందర్, సనాతన హిందూ ఉత్సవ సమితి గౌరవాధ్యక్షులు ప్రఫుల్, నాయకులు బండారి సతీష్, అశోక్ స్వామి, సభ్యులు మాధవ్, నర్సాగౌడ్, సూర్యకాంత్, బండారి దేవన్న తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అన్ని వసతులు కల్పిస్తాం

**- ఎమ్మెల్యే జోగురామన్న**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థుల సౌకర్యార్థం అన్ని వసతులు కల్పిస్తూ విద్యార్థుల ఉన్నతికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యేజోగురామన్న అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను బుధవారం ఎమ్మెల్యే పరిశీలించారు. పనుల వివరాలను ప్రిన్సిపాల్ అనిత ఎమ్మెల్యేకు వివరించారు. గతంలో ప్రతిపాదించిన పనులు పూర్తి కావొస్తున్నాయని వివరించారు. సిద్ధంగా ఉన్న ల్యాబ్‌లో కంప్యూటర్‌లు అందించాలని, శాశ్వత ప్రహారి నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు. ఈకార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి,నాయకులు ఉన్నారు